
వరంగల్‌చౌరస్తా: ఆయుర్వేద హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

గిర్మాజీపేట: రామన్నపేటలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్

కాశీబుగ్గ: పైడిపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వేడుకలు నిర్వహిస్తున్న వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ


కరీమాబాద్: నన్నపునేనికి కేక్ తినిపిస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ

ఘనంగా కేటీఆర్ బర్త్‌డే

- యువనేత పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలో సేవా కార్యక్రమాలు
- పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేతలు
- ఉత్సాహంగా పాల్గొన్న అభిమానులు

నర్సంపేట: కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, వర్ధన్నపేట: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్‌లు కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వరంగల్ 27వ డివిజన్‌లోని అనంతలక్ష్మి ఆయుర్వేద దవాఖానలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోలెపాక విజయ్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంజీఎం ఆవరణలో 24వ డివిజన్ నాయకుడు దాచేపల్లి సీతారాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. బీఆర్ఎస్ 36వ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య ఆధ్వర్యంలో చింతల్ ప్రధాన కూడలిలో కేక్ కట్ చేశారు. వరంగల్ 33వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు సురేశ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్‌తోటలో నన్నపునేని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. 26వ డివిజన్‌లో నర్సింహరాములు దవాఖాన వద్ద బీఆర్ఎస్ నాయకులు, దుర్గేశ్వరస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ఎలకంటి సతీశ్, 29వ డివిజన్ రామన్నపేటలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

వాడవాడలా వేడుకలు

కేటీఆర్ బర్త్ డే వేడుకలను వరంగల్ 32, 39, 40, 41, 42, 43 డివిజన్లలో టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. శంభునిపేట జంక్షన్‌లో 41, 42వ డివిజన్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నన్నపునేని పాల్గొని కేక్ కట్ చేశారు. 32వ డివిజన్‌లో అధ్యక్షుడు పొగాకు సందీప్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నన్నపునేని నరేందర్ కేక్ కట్ చేశారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నరేందర్ కేక్ కట్ చేశారు. అనంతరం మంకీపుడ్ కోర్టులో మొక్కలు నాటారు. కాశీబుగ్గ జంక్షన్, తెలంగాణ జంక్షన్‌లో సిలువేరు పవన్, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. నన్నపునేని హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వరంగల్‌లోని 3వ డివిజన్ పైడిపల్లిలో అధ్యక్షుడు పండుగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. 25వ డివిజన్ మండిబజార్‌లో బీఆర్ఎస్ నాయకుడు మసూద్ భారీ కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. వరంగల్ ఆటోనగర్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలలో భారత జాగృతి నాయకుడు మడిపల్లి సుశీల్‌గౌడ్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అలాగే, పరకాలకు చెందిన తిరుమల చంద్రశేఖర్-శోభన కుమార్తె ధీయన పుట్టిన రోజు సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఖిలా వరంగల్‌లోని అమరవీరుల స్తూపం జంక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. 38వ డివిజన్ ఫోర్టురోడ్డులో రాధారపు రామేశ్, 34వ డివిజన్ శివనగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో నన్నపునేని స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆర్‌టీఏ జంక్షన్‌లో ఉద్యమకారులు కేక్‌లు కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు.

కేకులు కట్ చేసి.. స్వీట్ల పంపిణీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నల్లబెల్లిలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఖానాపురంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు కేక్ కట్ చేశారు. పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గిర్నిబావి సెంటర్‌లో కేటీఆర్ బర్త్‌డే వేడుకలు జరిగాయి. వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి నాయకులతో కలిసి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. రాయపర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు, గారె నర్సయ్య పార్టీ శ్రేణులతో కలిసి కట్ చేసి సంబురాలు నిర్వహించారు. గీసుగొండ మండలంలోని మచ్చాపురంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. నెక్కొండలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్ తదితరులు కేక్ కట్ చేశారు.

గీసుగొండ: మచ్చాపురంలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు

దుగ్గొండి: గిర్నిబావిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

నెక్కొండ: కేటీఆర్ బర్త్‌డే వేడుకల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు

పోచమ్మమైదాన్: ఆటోనగర్‌లోని అంధుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

సూపరింటెండెంట్లకు శుభాకాంక్షలు

వరంగల్‌చౌరస్తా, జూలై 24: ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మురళిని ఐఎన్‌టీయూసీ(3194) ఎంజీఎం విభాగం అధ్యక్షురాలు ప్రేమలత ఆధ్వర్యంలో బుధవారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్‌ను పలు యూనియన్ల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, హాస్పిటల్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షురాలు శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి ప్రీతిసజని, వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సభ్యులు సల్మా, శైలజ, అశ్విని, రేణుక, అరుణ, రాజ్యలక్ష్మి, అవినాష్, నేత్ర వైద్యశాల పరిపాలనాధికారి రమేశ్, కార్యాలయ సూపరింటెండెంట్ రమణారావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

అడ్మినిస్ట్రేషన్ కోఆర్డినేటర్‌గా అదనపు కలెక్టర్

వరంగల్‌చౌరస్తా, జూలై 24: ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సేవలను మెరుగుపర్చేందుకు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా హనుమకొండ అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డిని కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోఆర్డినేటర్ (పరిపాలనా వ్యవహారాల సమన్వయకర్త)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఆయన ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించారు.

నియామకానికి టీజీజీడీఏ వ్యతిరేకం

వెంకట్‌రెడ్డి నియామకాన్ని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ వ్యతిరేకించింది. అసోసియేషన్ కాకతీయ మెడికల్ కళాశాల విభాగం కార్యదర్శి డాక్టర్ అంబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారిని కాకుండా ఇతర శాఖల అధికారిని పర్యవేక్షకుడిగా నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తీర్మానం చేశారు. కలెక్టర్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేసుకోవాలని కోరారు. కోశాధికారి డాక్టర్ ప్రభాకర్, వైద్యులు చిన్నికృష్ణ, హనుమంతరావు, రామ్మోహన్, రాజేశ్వరి, అర్చన, మాధవి, సునీత, విద్యాసాగర్ పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు అప్రజాస్వామికం

నర్సంపేట, జూలై 24: న్యాయవాదులపై దాడులు, వేధింపులు అప్రజాస్వామికమని నర్సంపేట కోర్టు సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ అన్నారు. న్యాయవాదిపై నల్లబెల్లి ఎస్సై దుర్భాషలాడడాన్ని నిరసిస్తూ బుధవారం నర్సంపేట కోర్టులో విధులు బహిష్కరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా సీఎం చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో అధ్యక్షుడు పుట్టపాక రవి, తండా సారంగపాణి, కొమ్ము రమేశ్, కే సంజీయ్‌కుమార్, నర్సింహారెడ్డి, మోటూరి రవి, రంగనాథస్వామి, పండుగ శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

నర్సంపేట రూరల్, జూలై 24: మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన గ్రామాల నాయకులతో కలిసి నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి వినతిపత్రం అందజేశారు. మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడున్నారని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు బండారి రమేశ్, వెంకటేశ్, సారంగం, రమేశ్, సాంబయ్య, మల్లయ్య ఉన్నారు.

350 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, జూలై 24: ఉప్పరపల్లిలో 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ బుధవారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఉప్పరపల్లి శివారులోని పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డికి చెందిన సాయిరాం బిన్నీ రైస్‌లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 9.10 లక్షల విలువైన 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. సోదాల్లో సీఐ రాజు, ఏఎస్సై లక్ష్మణమూర్తి ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడి

ఖానాపురం, జూలై 24: పంటల సాగులో రైతులు సరైన సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడి సాధ్యమని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ అన్నారు. బుధవారం ఆమె అశోక్‌నగర్, చిలుకమ్మతండాలో వరి, మక్కజొన్న, పత్తి, కంది పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఆమె వెంట కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రతా మిషన్ అధికారి సారంగం, ఏఈవో నాగరాణి ఉన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ పనుల్లో వేగం పెంచాలి

వరంగల్, జూలై 24: అవెన్యూ ప్లాంటేషన్ పనుల్లో వేగం పెంచాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యాన అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ పార్కులు శుభ్రంగా ఉండేలా సహాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. 66 డివిజన్లలో ఎంపిక చేసిన చెరువుల కట్టలను శుభ్రం చేసి మొక్కలు నాటే ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఔత్సాహిక స్వయం సహాయక సంఘాలను గుర్తించాలని కమిషనర్ మెప్మా అధికారులను ఆదేశించారు. బల్దియా ఆవరణలోని ఇండోర్ స్టేడియం మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.

బల్దియాలో ముగ్గురు డీఈల బదిలీ

వరంగల్, జూలై 24: జీడబ్ల్యూఎంసీ ఇంజినీరింగ్ విభాగంలో ముగ్గురు డీఈలు బుధవారం బదిలీ అయ్యారు. డీఈ సంజయ్‌కుమార్‌ను హైదరాబాద్ కార్పొరేషన్, టీ రవికుమార్ వరంగల్ పబ్లిక్ హెల్త్ సబ్ డివిజన్‌కు, ఇస్రత్ జహాన్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యూనిట్-3కి బదిలీ అయ్యారు.

మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు

వరంగల్, జూలై 24: కార్పొరేషన్ కార్యాలయంలో ఇందిరా మహిళా క్యాంటీన్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మేయర్ సుధారాణి మెప్మా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె అధికారులతో సమీక్షించారు. బల్దియా ప్రధాన, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంతోపాటు నగరంలో ఐదు క్యాంటీన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మేయర్ అన్నారు.

కుక్కల దాడితో ఇద్దరికి తీవ్ర గాయాలు

పర్వతగిరి/చెన్నారావుపేట, జూలై 24: వీధి కుక్కల దాడిలో బాలుడు, విద్యార్థి గాయపడిన ఘటన బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి, చెన్నారావుపేట మండలాల్లో జరిగింది. పర్వతగిరికి చెందిన బాసాని మనోజ్ కుమారుడు విహాన్ బుధవారం ఉదయం తమ ఇంటి ఎదుట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో గాయపడిన బాలుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయిన్‌పహాడ్‌కు చెందిన విద్యార్థి శివ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. స్కూల్‌కు వెళ్తుండగా కుక్కలు వెంటపడడంతో పరిగెత్తి డ్రైనేజీలో పడ్డాడు. కాలుకు గాయం కాగా శివను దవాఖానకు తరలించారు.

'సెలవు ప్రకటించాలి'

చెన్నారావుపేట, జూలై 24: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి రోజు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రమేశ్‌గౌడ్ కోరారు. ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన బోజెర్వుకు చెందిన దీనకొండ నాగేశ్వరావు కుటుంబానికి బీసీ కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ. 25 వేల చెక్కును బుధవారం అందజేశారు.

కేఎంసీకి పార్థివదేహం అప్పగింత

వరంగల్‌చౌరస్తా, జూలై 24: తెలంగాణ నేత్ర, అవయవ, శరీరదాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేఎంసీకి పార్థివదేహాన్ని అప్పగించారు. హనుమకొండ సహృదయ వృద్ధాశ్రమంలో అనారోగ్యం తో చిలుకమ్మ(76) బుధవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ఆశ్రమ నిర్వాహకులు యాకూబీ, చోటు కేఎంసీకి అప్పగించారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

నెక్కొండ, జూలై 24: మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పదో బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీలో ప్రవేశానికి విద్యార్థులను ఎంపిక చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి

- కేంద్ర బడ్జెట్‌పై నిరసనలు
- మోదీ దిష్టిబొమ్మల దహనం

ఖిలావరంగల్: శివనగర్‌లో కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

ఖానాపురం, జూలై 24: బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వం పక్షపాతం చూపినందున రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ధర్మారావుపేటలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేకల కుమారస్వామి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పెరుమాండ్ల సత్యం, పోతరాజు కరుణాకర్, సమ్మయ్య, అశోక్, తిరుపతి, రామకోటి, మల్లారెడ్డి, సంపత్, కృష్ణ, నవీన్, రవి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

చెన్నారావుపేట/సంగెం/గీసుగొండ/ఖిలావరంగల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లు ఉందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉందన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు తేవడంలో విఫలమైన బీజేపీ ఎంపీలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షుడు సన్నెబోయిన రమేశ్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ సంగెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపెల్లి రమేశ్, ఏపీఆర్, అచ్చ నాగరాజు, నరహరి, గూడ సంపత్‌రెడ్డి, కాగితాల జగన్నాథాచారి, శ్రీకర్, మునుకుంట్ల మోహన్, రాంరెడ్డి, శ్రావణ్‌కుమార్, కె.వెంకటయ్య పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల క్రాస్ రోడ్డులో కాంగ్రెస్ నాయకులు మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, జావిద్, ప్రవీణ్, రాజు, అభిలాష్ పాల్గొన్నారు. వరంగల్ శివనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రవి, షేక్ బాష్‌మియా, లక్ష్మణ్, రవీందర్, శరత్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ఈరమ్మ(ఫైల్)

నల్లబెల్లి, జూలై 24: శతాధిక వృద్ధురాలు మృతి చెందిన ఘటన మూడుచెక్కలపల్లెలో జరిగింది. గ్రామానికి చెందిన బరిగెల ఈరమ్మ(118) అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ముగ్గురు కొడుకులు, కూతురుతోపాటు మనుమలు, మునిమనుమలు 32 మంది ఉన్నారు.

'గొర్రెల పంపిణీకి బడ్జెట్ కేటాయించాలి'

చెన్నారావుపేట, జూలై 24: ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో గొర్రెల పంపిణీకి నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెడుతూ బడ్జెట్ కేటాయించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది డీడీలు తీసి గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

'కాంగ్రెస్ హామీలు నిలబెట్టుకోవాలి'

గీసుగొండ, జూలై 24: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి ఏలోకి మారుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ముదిరాజ్ మహాసభ మండల కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ రియాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గీసుగొండ మత్స్య సొసైటీ డైరెక్టర్ కంబాల కోటి, నర్సింహస్వామి, భూసాని రఘు, దూల ఉపేందర్, వేణు, కోటి, శ్రీను, పరమేశ్ పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఎర్రబెల్లి

రాయపర్తి, జూలై 24: పెర్కవేడుకు చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి తండ్రి బక్కయ్య బుధవారం మృతి చెందాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామానికి చేరుకొని బక్కయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు.

పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలి

ఏవో ప్రశాంత్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్య శారద

పర్వతగిరి, జూలై 24: ఇటీవల దెబ్బతిన్న చింతనెక్కొండ చెరువు కట్టను కలెక్టర్ సత్య శారద బుధవారం పరిశీలించారు. రెండు రోజుల్లో చెరువు కట్ట పనులను పూర్తి చేయాలని ఐబీ అధికారులను ఆదేశించారు. అనంతరం పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. భోజనాన్ని పరిశీలించారు. సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గీజర్ ద్వారా విద్యార్థులకు వేడినీళ్లు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని హాస్టల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్‌లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. తర్వాత పర్వతగిరిలో రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. రుణమాఫీపై ఆరా తీశారు. అంతేకాకుండా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. హాస్టల్ విద్యార్థులను ప్రత్యామ్నాయంగా పర్వతగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మూడో ఫ్లోర్‌లో సౌకర్యాలను కల్పించి వెంటనే అక్కడకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, ఎంపీవో శ్రీనివాస్, ఏవో ప్రశాంత్‌కుమార్ ఉన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

ఖిలావరంగల్: వన మహోత్సవంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్‌లో డీఎఫ్‌వో అనుజ్ అగర్వాల్‌తో కలిసి ఆమె వన మహోత్సవంపై సమీక్షించారు. జిల్లా టార్గెట్ 25.58 లక్షల మొక్కలు లక్ష్యమని, ఇప్పటివరకు 16.17 ల